జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం




## భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 20 | ఆగస్టు | 2026 ◆ పేజీలు : 7


# నాలుగు దశాబ్దాలు బొగ్గుకే డిమాండ్!

- దేశ ఇంధన భద్రతలో సింగరేణి కీలక పాత్ర
- బొగ్గుతో పాటు పునరుత్పాదక విద్యుత్ రంగంలోనూ విస్తరణ
- బొగ్గు ఉత్పత్తి పెంపుపై సంస్థ దృష్టి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఆగస్టు 19, ప్రజాజ్యోతి:** దేశ ఇంధన భద్రతకు అవసరమైన బొగ్గును అందించడంతో పాటు పునరుత్పాదక విద్యుత్ రంగంలోనూ సింగరేణి తన వంతు పాత్ర పోషిస్తుందని సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి తెలిపారు. హైదరాబాద్‌లో జరుగుతున్న ఇండియన్ ఎనర్జీ సమ్మిట్ అండ్ ఎక్స్‌పోలో బుధవారం నిర్వహించిన 'భారత ఇంధన భద్రత–విద్యుత్ ఉత్పత్తి' గోష్టిలో

మిగతా 2 లో...

# రేగా నిరుపరాధేనంట..
## హైకోర్టు తీర్పుతో ఊరట!

- రేగా కాంతారావుపై నమోదైన కేసు కొట్టివేత
- కేసును సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించిన మాజీ ఎమ్మెల్యే
- అరెస్టుపై అప్పట్లో వచ్చిన వార్తల మధ్య వెలువడిన కీలక తీర్పు
- తీర్పుతో జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19, ప్రజాజ్యోతి:** పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు రేగా కాంతారావుపై నమోదైన లైంగిక వేధింపుల కేసును తెలంగాణ హైకోర్టు కొట్టివేయడంతో ఆయనకు ఊరట లభించింది. ఈ తీర్పుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రేగా కాంతారావు అభిమానులు సంబరాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ జెండాలతో ర్యాలీలు నిర్వహిస్తూ 'జై రేగా.. జై బీఆర్ఎస్.. జై కేసీఆర్' అంటూ నినాదాలు చేశారు. వివరాల్లోకెళ్తే హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో జూలై 31న రేగా కాంతారావుపై

మిగతా 2 లో...



2 లో..

- 7,437 పోస్టులకు ఆగస్టు 19 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం
- భద్రాద్రి జిల్లా క్యాడర్‌కు 171 పోస్టులు
- 2022తో పోలిస్తే సివిల్ పోస్టులు 74 పెరుగుదల
- ఇంటర్‌తో కానిస్టేబుల్.. డిగ్రీతో ఎస్ఐ
- వయోసడలింపుతో మరింత మందికి అవకాశం
- జీవో-46పై అభ్యర్థుల్లో మళ్లీ ఆసక్తి
- సెప్టెంబర్ 9 వరకు దరఖాస్తులకు అవకాశం..

## ఖాకీ కొలువుల లెక్క తేలింది..
# భద్రాద్రికి 171

పోలీస్ ఉద్యోగం కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు మరోసారి అవకాశం తలుపుతట్టింది. తెలంగాణ పోలీస్ నియామక మండలి 7,437 పోస్టులతో జారీ చేసిన నోటిఫికేషన్‌కు బుధవారం నుంచి దరఖాస్తుల ప్రక్రియ మొదలైంది. ఆగస్టు 19 ఉదయం 8 గంటల నుంచి సెప్టెంబర్ 9 సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా భారీ పోటీ ఉండనున్నప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభ్యర్థులకు ఈసారి ప్రత్యేక అవకాశం ఉంది.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 19, (ప్రజాజ్యోతి)** ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా, పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్లోని ఐడీఓసీ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో కలిసి జిల్లా కలెక్టర్ అంకిత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని ఓటర్లు, వివరాల్లోని వ్యత్యాసాలను గుర్తించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ పూర్తైన అనంతరం మ్యాపింగ్ కాని ఓటర్లు, వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత తేదీ, సమయంలో హాజరై పౌరసత్వాన్ని నిర్ధారించే సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధ్రువపత్రాలను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించాలని, అలాగే అక్టోబర్ 15 వరకు నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు

మిగతా 2 లో...

# రామన్నగూడెంలో టైలరింగ్ శిక్షణ ప్రారంభం



- గిరిజన యువతకు స్వయం ఉపాధి దిశగా అడుగు
- శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ
- ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 30 వరకు శిక్షణ

2 లో...

## రామన్నగూడెంలో టైలరింగ్ శిక్షణ ప్రారంభం

**అశ్వారావుపేట, ఆగస్టు 19, ప్రజా జ్యోతి :** గిరిజన యువతకు వృత్తి నైపుణ్యాలు అందించి స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించే లక్ష్యంతో అశ్వారావుపేట మండలం రామన్నగూడెంలో సెల్ఫ్ ఎంప్లాయిడ్ టైలర్ బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. గిరిజన సంక్షేమ శాఖ–తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) భద్రాచలం పరిధిలోని యువజన శిక్షణ కేంద్రం–అశ్వారావుపేట ఆధ్వర్యంలో రామన్నగూడెం ఆఫ్ క్యాంపస్‌లో ఈ శిక్షణ నిర్వహిస్తున్నారు. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 30వ తేదీ వరకు శిక్షణ కొనసాగనుంది. గ్రామీణ, గిరిజన ప్రాంతాల యువతకు స్థానికంగానే వృత్తి నైపుణ్యాలను అందించి, భవిష్యత్తులో స్వయం ఉపాధి పొందేలా చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ.. గిరిజన యువతకు విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు కూడా ఎంతో అవసరమన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఒక నైపుణ్యాన్ని నేర్చుకుని సొంతంగా ఉపాధి పొందే దిశగా యువత ముందుకు సాగాలని సూచించారు. టైలరింగ్ వంటి వృత్తి ఆధారిత శిక్షణలు యువతకు మంచి ఆదాయ మార్గాలను కల్పించే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ అందిస్తున్న శిక్షణ అవకాశాలను యువత పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## నాలుగు దశాబ్దాలు బొగ్గుకే డిమాండ్!

(మొదటి పేజీ తరువాయి...)

ఆయన పాల్గొని మాట్లాడారు. దశాబ్దాలుగా దేశ ఇంధన అవసరాలకు సింగరేణి బొగ్గు అందిస్తోందని తెలిపారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చేందుకు సింగరేణితో పాటు రాష్ట్ర జెన్‌కో, ట్రాన్స్‌కో సమష్టిగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. సంస్థ వ్యాపార విస్తరణలో భాగంగా థర్మల్ విద్యుత్, సౌర విద్యుత్, కీలక ఖనిజాల రంగాల్లోకి కూడా అడుగుపెట్టిందన్నారు. దేశంలో బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తికి మరో నాలుగు దశాబ్దాల పాటు డిమాండ్ ఉండే అవకాశం ఉందని సీఎండీ పేర్కొన్నారు. అందువల్ల భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని బొగ్గు ఉత్పత్తిని పెంచేందుకు సింగరేణి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని తెలిపారు. అదే సమయంలో పునరుత్పాదక ఇంధన రంగంలోనూ సంస్థ తన బాధ్యతను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఇంధన భద్రత, విద్యుత్ ఉత్పత్తి అంశాలపై జరిగిన ఈ గోష్ఠికి ప్రొఫెసర్ పవన్‌కుమార్ పరనంది సమన్వయకర్తగా వ్యవహరించారు. తెలంగాణ ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ పాల్గొన్నారు. ప్యానెల్ చర్చలో తెలంగాణ పవర్ జనరేషన్ కార్పొరేషన్ సీఎండీ డాక్టర్ ఎస్.హరీష్, రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన నిగమ్ సీఎండీ దేవేంద్ర శృంగి, ఎన్టీపీసీ సౌత్ రీజియన్ ఈడీ అజయ్ శర్మ, గ్రిడ్‌కో ఎండీ డాక్టర్ సత్యప్రియ రథ్, ఒడిశా పవర్ జనరేషన్ కార్పొరేషన్ ఎండీ కేదార్ రంజన్ పాండు, ఛత్తీస్‌గఢ్ స్టేట్ పవర్ జనరేషన్ కంపెనీ ఎండీ సంజీవక◌ుమార కటియార్ తదితరులు పాల్గొన్నారు.

## రేగా నిరుపరాధేనంట..

(మొదటి పేజీ తరువాయి...)



ఓ యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి లైంగికంగా వేధించారని, వ్యక్తిగత ఫొటోలు, వీడియోలతో బెదిరించారని యువతి ఆరోపించింది. రియల్ ఎస్టేట్ పెట్టుబడి పేరుతో తన వద్ద నుంచి రూ.4 లక్షలు తీసుకున్నారని కూడా ఫిర్యాదులో పేర్కొంది. ఈ ఆరోపణల ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదైన వెంటనే రేగా కాంతారావు దానిని సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తనపై వచ్చిన ఆరోపణలను ఆయన ఖండిస్తూ, తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ కొనసాగుతున్న సమయంలోనే ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు కొన్ని వార్తా కథనాలు వెలువడ్డాయి. అయితే అరెస్టు, తదుపరి పోలీసు చర్యలపై అప్పట్లో భిన్నకథనాలు వెలువడటంతో ఈ అంశం కూడా చర్చకు వచ్చింది. ఇదిలా ఉండగా, తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ రేగా కాంతారావు చేసిన న్యాయపోరాటంలో తాజాగా హైకోర్టు తీర్పు వెలువడింది. పంజాగుట్ట పోలీసులు నమోదు చేసిన లైంగిక వేధింపుల కేసును హైకోర్టు కొట్టివేసింది. దీంతో కేసు నమోదైన నాటి నుంచి కొనసాగుతున్న న్యాయపరమైన పరిణామాలకు కీలక మలుపు వచ్చింది. హైకోర్టు తీర్పుతో రేగా కాంతారావుకు న్యాయపరంగా ఊరట లభించిందంటూ బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నాయి. ఇప్పటివరకు ఈ కేసు కారణంగా రాజకీయంగా ఎదురైన విమర్శలకు తీర్పుతో సమాధానం లభించిందని పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. దీంతో జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సంబరాలు నిర్వహించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కేసు నమోదు నుంచి హైకోర్టు తీర్పు వరకు జరిగిన పరిణామాలు జిల్లాలో రాజకీయంగానూ తీవ్ర చర్చకు దారితీశాయి. ఇప్పుడు కేసును హైకోర్టు కొట్టివేయడంతో రేగా కాంతారావు వ్యవహారంలో మరో కీలక అధ్యాయం ముగిసినట్లు బీఆర్ఎస్ శ్రేణులు భావిస్తున్నాయి. తీర్పు నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా చోటుచేసుకున్న సంబరాలు కూడా ఈ పరిణామంపై పార్టీ శ్రేణుల స్పందనకు అద్దం పట్టాయి.

# ఖాకీ కొలువుల లెక్క తేలింది.. భద్రాద్రికి 171

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):** పోలీస్ ఉద్యోగం కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు మరోసారి అవకాశం తలుపుతట్టింది. తెలంగాణ పోలీస్ నియామక మండలి 7,437 పోస్టులతో జారీ చేసిన నోటిఫికేషన్‌కు బుధవారం నుంచి దరఖాస్తుల ప్రక్రియ మొదలైంది. ఆగస్టు 19 ఉదయం 8 గంటల నుంచి సెప్టెంబర్ 9 సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా భారీ పోటీ ఉండనున్నప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభ్యర్థులకు ఈసారి ప్రత్యేక అవకాశం ఉంది. సివిల్, ఏఆర్ కానిస్టేబుల్ విభాగాల్లో జిల్లాకు 171 పోస్టులు ఉండటం ఆసక్తి రేపుతోంది.

**2022 తో పోలిస్తే 68 అధికం..**

ఈసారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్యాడర్‌కు సివిల్ కానిస్టేబుల్ 139, ఏఆర్ కానిస్టేబుల్‌లో 31 ప్రత్యక్ష నియామక, ఒక పరిమిత నియామక పోస్టు కలిపి మొత్తం 171 పోస్టులు అందుబాటులోకి వచ్చాయి. ఎస్ప◌ీఎఫ్, అగ్నిమాపక, జైళ్ల శాఖల పోస్టులు రాష్ట్రస్థాయి లేదా ప్రత్యేక యూనిట్ల పరిధిలో ఉండటంతో వాటిని జిల్లా కోటాలో చేర్చలేదు. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే 3,697 సివిల్ కానిస్టేబుల్, 1,052 ఏఆర్ కానిస్టేబుల్, 1,380 ఎస్పీఎఫ్ కానిస్టేబుల్, 751 ఫైర్ ఫైటర్, 208 వార్డర్ పోస్టులతో పాటు సబ్ ఇన్‌స్పెక్టర్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్, డిప్యూటీ జైలర్, ఏఎస్ఐ, డ్రైవర్, మెకానిక్ పోస్టులు కూడా భర్తీ చేయనున్నారు. ఇక 2022 నియామకాలతో పోలిస్తే భద్రాద్రి జిల్లాలో సివిల్ కానిస్టేబుల్ పోస్టులు 65 నుంచి 139కు పెరిగి 74 అదనంగా వచ్చాయి. ఏఆర్ పోస్టులు మాత్రం 38 నుంచి 32కు ఆరు తగ్గాయి. అయినప్పటికీ రెండు విభాగాలను కలిపి చూస్తే 2022లో 103గా ఉన్న సంఖ్య ఈసారి 171కు చేరింది. దీంతో గత నియామకంతో పోలిస్తే అధికంగా 68 కొలువులతో జిల్లాలోని నిరుద్యోగులకు ఈసారి మరిన్ని అవకాశాలు అందుబాటులోకి వచ్చినట్లయింది.

**ఇంటర్‌తో కానిస్టేబుల్.. డిగ్రీతో ఎస్ఐ**

కానిస్టేబుల్, ఏఆర్, ఎస్పీఎఫ్, ఫైర్ ఫైటర్, వార్డర్ పోస్టులకు ప్రధానంగా ఇంటర్మీడియట్ అర్హత అవసరం. సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు డిగ్రీ ఉండాలి. డ్రైవర్, మెకానిక్, వేలిముద్రల విభాగం

| పోస్టు | 2022 | 2026 | మార్పు |
|---|---|---|---|
| సివిల్ కానిస్టేబుల్ | 65 | 139 | +74 |
| ఏఆర్ కానిస్టేబుల్ | 38 | 32 | -6 |
| మొత్తం | 103 | 171 | +68 |

పోస్టులకు అదనపు సాంకేతిక అర్హతలు ఉన్నాయి. పోస్టును బట్టి అర్హతలు మారే అవకాశం ఉన్నందున దరఖాస్తు చేసే ముందు సంబంధిత పోస్టు నిబంధనలు పరిశీలించాలి. ఈసారి వయోపరిమితిలో ప్రభుత్వం సడలింపు ఇవ్వడంతో గతంలో వయస్సు కారణంగా దరఖాస్తు చేయలేకపోయిన పలువురికి అవకాశం దక్కుతోంది. ప్రతి పోస్టుకు వయోపరిమితి వేర్వేరుగా ఉంటుంది. అభ్యర్థులు తమ పుట్టిన తేదీని నోటిఫికేషన్‌లో పేర్కొన్న వయస్సు లెక్కింపు తేదీతో సరిపోల్చుకోవాలి. రిజర్వేషన్ వర్గాలకు నిబంధనల ప్రకారం అదనపు సడలింపు ఉంటుంది.

**జీవో–46పై పాత గందరగోళం వద్దు**

2022 పోలీస్ నియామకాల సమయంలో స్థానిక క్యాడర్ కేటాయింపులకు సంబంధించిన జీవో–46పై పెద్ద ఎత్తున అభ్యంతరాలు, ఆందోళనలు జరిగాయి. ముఖ్యంగా జిల్లాల వారీగా ఉద్యోగ అవకాశాల విషయంలో అభ్యర్థులు ప్రశ్నలు లేవనెత్తారు. అయితే ఇప్పుడు కొత్త నోటిఫికేషన్ వెలువడింది. అభ్యర్థులు పాత ప్రచారాన్ని నమ్మకుండా 2026 నోటిఫికేషన్‌లోని స్థానిక క్యాడర్, అర్హత, వయస్సు నిబంధనలనే ప్రామాణికంగా తీసుకోవాలి. దరఖాస్తుకు చివరి తేదీ సెప్టెంబర్ 9. చివరి రోజు వరకు వేచి ఉండకుండా ముందుగానే దరఖాస్తు పూర్తి చేసుకుని, రాత పరీక్షతో పాటు శారీరక పరీక్షకు కూడా ఇప్పటి నుంచే సిద్ధమైతే ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునే అవకాశం ఉంటుంది.




# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)




చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో చేపడుతున్న చర్యలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి రాష్ట్ర స్థాయికి పంపాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సులభంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై విస్తృతంగా అవగాహన కల్పించి, అవసరమైన ధ్రువపత్రాలతో నిర్ణీత సమయంలో హాజరయ్యేలా చూడాలని సూచించారు. నోటీసుల జారీ, క్లెయిమ్‌లు–అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం తదితర ప్రతి దశను అధికారులు సమన్వయంతో పర్యవేక్షిస్తూ, నిర్ణీత కాలపరిమితిలో ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియకు సంబంధించిన స్థితిగతులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియలో గుర్తించిన వివరాల్లోని వ్యత్యాసాలు, మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను నియోజకవర్గాల వారీగా వివరించారు. పినపాక నియోజకవర్గంలో 39,670 వివరాల్లో వ్యత్యాసాలు , 16,421 నో మ్యాపింగ్, ఇల్లెందు నియోజకవర్గంలో 37,660 వివరాల్లో వ్యత్యాసాలు, 5,656 నో మ్యాపింగ్, కొత్తగూడెం నియోజకవర్గంలో 46,743 వివరాల్లో వ్యత్యాసాలు, 23,428 నో మ్యాపింగ్ ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో 28,994 వివరాల్లో వ్యత్యాసాలు, 7,361 నో మ్యాపింగ్, భద్రాచలం నియోజకవర్గంలో 27,162 వివరాల్లో వ్యత్యాసాలు, 7,340 నో మ్యాపింగ్ ఉన్నట్లు వివరించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 1,80,229 వివరాల్లో వ్యత్యాసాలు, 60,206 నో మ్యాపింగ్ ఉన్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి జిల్లా కలెక్టర్ అంకిత్ వివరించారు. డిజిటైజేషన్ ప్రక్రియలో ఎదురవుతున్న అంశాలను నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తూ, ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు గ్రామాలు, మున్సిపల్ పరిధిలో ధ్రువపత్రాల స్వీకరణకు తేదీ, సమయాలను ముందుగానే ఖరారు చేయాలని అధికారులకు సూచించారు. ఆయా కేంద్రాల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు. అధికారులకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవసరమైన శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి దశలోనూ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, కాలపరిమితులకు అనుగుణంగా ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల విభాగం సూపర్డెంట్ రంగ ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు ఎన్నికల విభాగం సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మందుల మాయలో మాడిన వరి పంట!

- గ్రోమోర్ సూచించిన మందులు చల్లడంతో నష్టపోయిన కౌలు రైతులు శ్రీను, కోటేశ్వర రావు
- వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలి









**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల అబ్బుగూడెం గ్రామానికి చెందిన కౌలు రైతులు శ్రీను, కోటేశ్వరరావు వరి పంటలో కలుపు నివారణ కోసం గ్రోమోర్ కేంద్రం నుంచి సూచించిన మందులు కొనుగోలు చేసి తీవ్రంగా నష్టపోయినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరు ఇతరుల పొలాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నట్లు తెలిపారు. సుమారు 15 రోజుల క్రితం దాదాపు 10 ఎకరాల వరి పొలంలో కలుపు మొక్కలు ఎక్కువగా ఉండటంతో అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని గ్రోమోర్ కేంద్రానికి వెళ్లి పొలంలోని వరి, కలుపు మొక్కలను సిబ్బందికి చూపించారు.కలుపు నివారణకు ఏ మందులు ఉపయోగించాలో సూచించాలని కోరగా గ్రోమోర్ సిబ్బంది రెండు రకాల మందులను సూచించారు. సిబ్బంది సూచించిన మందులను రైతులు కొనుగోలు చేసి కలిపి సుమారు 10 ఎకరాల వరి పొలంలో పిచికారీ చేశారు. అయితే మందులు పిచికారీ చేసిన అనంతరం కలుపు మొక్కలు చనిపోకపోగా వరి మొక్కలు ఎర్రగా మారి మాడిపోయి తీవ్రంగా దెబ్బతిన్నాయని రైతులు తెలిపారు.పిచికారీ చేసిన నాలుగు రోజుల తర్వాత పంట పరిస్థితిని గ్రోమోర్ కేంద్రానికి వచ్చి సిబ్బందికి తెలియజేసినట్లు రైతులు శ్రీను, కోటేశ్వరరావు పేర్కొన్నారు. అనంతరం మరోసారి వేరే మందులు ఉపయోగించాలని గ్రోమోర్ సిబ్బంది సూచించడంతో వాటిని కూడా వినియోగించినా పంటలో ఎలాంటి మెరుగుదల కనిపించలేదని వారు వాపోయారు.తమకు జరిగిన నష్టంపై పలుమార్లు గ్రోమోర్ కేంద్రాన్ని సంప్రదించినా కంపెనీకి సమాచారం ఇస్తామని, పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెబుతున్నారే తప్ప ఇప్పటివరకు పొలాన్ని పరిశీలించేందుకు ఎవరూ రాలేదని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు రూ.8 వేల విలువైన మందులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మందుల బిల్లులు, ఉపయోగించిన మందుల డబ్బాలను సైతం చూపించారు.గ్రోమోర్ కేంద్రం సిబ్బంది సూచించిన మందులు వాడిన తర్వాతే వరి పంట తీవ్రంగా దెబ్బతిందని రైతులు పేర్కొంటున్నారు. సుమారు 10 ఎకరాల పంట దెబ్బతినడంతో కౌలు రైతులుగా తాము తీవ్రంగా నష్టపోయామని, తమను ఆదుకోవాలని కోరుతున్నారు.వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి పంట పొలాన్ని పరిశీలించి నష్టం ఎంత జరిగిందో అంచనా వేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రోమోర్ సిబ్బంది సూచించిన మందుల వల్లే పంట దెబ్బతిందా అనే విషయాన్ని పరిశీలించి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు నష్టపోయిన కౌలు రైతులు శ్రీను, కోటేశ్వరరావులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## చర్లలో బీఆర్ఎస్ మహాధర్నా

- కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబీమా కొనసాగించాలని డిమాండ్
- తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేత



**చర్ల, ఆగస్టు 19:(ప్రజా జ్యోతి):** కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబీమా పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ చర్ల మండల బీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం చర్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను, రైతు కుటుంబాలకు అండగా నిలుస్తున్న రైతుబీమా పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయరాదన్నారు. పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. పేదల సంక్షేమ పథకాలను నిరంతరం కొనసాగించాలని కోరారు. ఆడబిడ్డలకు అండగా బీఆర్ఎస్ పార్టీ నిలుస్తుందని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల కో-కన్వీనర్ అయినవోలు పవన్‌కుమార్, మాజీ మండల అధ్యక్షుడు సోయం రాజారావు, పార్టీ సీనియర్ నాయకులు తోటపల్లి మాధవరావు, పెద్ద బుజ్జి, గొర్ల రాజబాబు, జోగిరాజు, కుదునూరు రాము, దినసరపు భాస్కర్‌రెడ్డి, పంజా రాజు, కాకి అనిల్, గోరింట్ల వెంకటేశ్వరరావు, కొంబత్తిని రాము, బొజ్జ సాయి ప్రణయ్ (బాచి), అంబోజి సతీష్, కుప్పాల నిరంజన్, కుప్పాల సౌజన్య, బేతంచర్ల నర్సవేణి, ఉప్పరిగూడెం సర్పంచ్ సోయం నాగలక్ష్మి, పెద్దమిడిసిలేరు సర్పంచ్ బెండబోయిన సుహాసిని, కుదునూరు సర్పంచ్ కుంజా కమల, కట్టం కన్నారావు, కారం కన్నారావు, సాదిక్, తెల్లం లక్ష్మీనారాయణ, సింగ సంతోష్, పాసిగంటి సంతోష్, సంతపూరి సతీష్, సృజన్, కుక్కదపు సాయి, మామిడి రాజు, తడికెల చంద్రశేఖర్, కొంగూరి సోమరాజు, బట్ట కొమరయ్య, గుమ్మల నరేంద్ర తదితర పార్టీ నాయకులు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ఆదివాసీలకు న్యాయం చేయాలి

- కానిస్టేబుల్ నియామకాల్లో 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి ):** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఏజెన్సీ బంద్‌లో భాగంగా తుడుం దెబ్బ ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ అభ్యర్థులకు 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బంద్‌కు విద్యాసంస్థలు, వ్యాపారులు, దుకాణదారులు తమవంతు మద్దతు తెలిపారు. కొన్ని దుకాణాలు మూసివేయగా, మరికొన్ని యథావిధిగా కొనసాగాయి.తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కుంజా వెంకటేష్ దొర మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ నిరుద్యోగులకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో న్యాయం జరిగేలా ప్రత్యేక రిజర్వేషన్లు పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. పోలీస్ కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్‌లో ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ అభ్యర్థులకు 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీ నిరుద్యోగ యువతకు న్యాయం జరిగేలా జీవో నంబర్ 3ను పునరుద్ధరించాలని, ఏజెన్సీ ప్రాంత ఆదివాసీల హక్కులను కాపాడేందుకు 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు.ఏజెన్సీ ప్రాంత ప్రజలు, నిరుద్యోగ యువత హక్కుల కోసం చేపట్టిన బంద్‌కు ప్రజలు సహకరించారని తెలిపారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం భవిష్యత్తులో కూడా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు మడివి నాగేంద్రబాబు, సున్నం వెంకటేష్, సుధాకర్, రత్నం బాబు, తాటిబాబు, సవలం గోపాల్, సున్నం నాగ ప్రసాద్, ఉకే తులసిరామ్, తాటి మహేష్, మడివి సందీప్, మడివి కార్తీక్, తాటి శివకృష్ణప్రసాద్‌తో పాటు ఆదివాసీ విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## రేగా కాంతారావుపై కేసు కొట్టివేత






**ఆళ్ళపల్లి, ఆగస్టు19 (ప్రజాజ్యోతి)** ఆళ్ళపల్లి మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపైన మోదైన కేసును హైకోర్టు కొట్టివేయడం హర్షణీయమని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాయం నరసింహారావు, మాజీ జడ్పీటీసీ హనుమంతరావు అన్నారు. బుధవారం ఆళ్ళపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేసు రాజకీయ కక్షతోనే నమోదైందని మొదటి నుంచి తాము చెబుతూ వచ్చామని, హైకోర్టు తీర్పుతో తమ వాదనకు బలం చేకూరిందన్నారు. సోషల్ మీడియా, కొన్ని మీడియా సంస్థల్లో జరిగిన అసత్య ప్రచారాలకు తాజా తీర్పుతో చెక్ పడిందని పేర్కొన్నారు. నిజం ఎప్పటికైనా గెలుస్తుందని పాయం నరసింహారావు, హనుమంతరావు అన్నారు. బీ ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఫోటోగ్రఫీ డే వేడుకలు



**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 19,(ప్రజాజ్యోతి)** ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని హైస్కూల్ రోడ్డులో గల స్వాతి స్టూడియో వద్ద బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త డాగ్ యురె చిత్రపటానికి పాల్వంచకు చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్లు ఎస్కె సుభాని ,రాము ,లు పూలమాలవేసి ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ జెండాను ఎగరవేశారు, అనంతరం తెలంగాణ తల్లి గేయాన్ని ఆలపించారు, అనంతరం పలువురు పలువురు ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు, అదేవిధంగా ఫోటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలకు అసోసియేషన్ కృషి చేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో పాల్వంచ ఫోటోగ్రాఫర్లు సూర్యం, సుధాకర్, భద్రం, అప్పారావు, రాజారావు, కార్తీక్, కుమార్, రఫీ ,శరత్ తదితరులు పాల్గొన్నారు.

## మహా పాదయాత్రకు సంపూర్ణ మద్దతు

- ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజుదొర



**చర్ల, ఆగస్టు 19(ప్రజా జ్యోతి):** ఆదివాసీ హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల సాధన, ఆదివాసీ సమాజ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న మహా పాదయాత్రకు ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజుదొర తెలిపారు.భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో సొందె వీరయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా పాదయాత్రకు ఆదివాసీ సమాజం నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఇరప రాజుదొర మాట్లాడుతూ ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడంతో పాటు 1/70 చట్టం, ఐదో షెడ్యూల్, పీసా , అటవీ హక్కుల చట్టం తదితర చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ యువత, నిరుద్యోగ ఆదివాసీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.ఆగస్టు 20న భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం వద్ద మహా పాదయాత్ర ముగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివాసీ సమాజం ఐక్యంగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఆదివాసీ యువత, నిరుద్యోగ విద్యార్థులు, మహిళలు, ఆదివాసీ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ హక్కుల కోసం గళమెత్తాలని కోరారు.

## ఏజెన్సీ బంద్ విజయవంతం



**చర్ల, ఆగస్టు 19:(ప్రజా జ్యోతి):** ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఏజెన్సీ బంద్‌లో భాగంగా చర్లలో బంద్ విజయవంతమైంది. తుడుందెబ్బ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు, వ్యాపార సముదాయాలు, వాణిజ్య సంస్థలను స్వచ్ఛందంగా మూసివేశారు.ఈ సందర్భంగా తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ హక్కులను పరిరక్షించడంతో పాటు ఏజెన్సీ ప్రాంతాల్లో 1/59, 1/70 చట్టాలు, 1996 పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 3 స్థానంలో ఏజెన్సీ ప్రాంతాల్లో 100 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కొత్త జీవోను ప్రభుత్వం ప్రకటించాలని కోరారు.పోలీస్ నియామకాల్లో జీవో నంబర్ 109 ప్రకారం 75 శాతం ఉద్యోగాలను ఆదివాసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. 1/70 చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు గిరిజనేతరులు చేస్తున్న ప్రయత్నాలను తుడుందెబ్బ ఉద్యమం ద్వారా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ సీనియర్ నాయకులు తాటి రామకృష్ణ, మండల నాయకులు పురిటి ప్రశాంత్, కోరం మృగరాజు, సప్క మధు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తాసిల్దార్ ఆధ్వర్యంలో జిపిఓ. బీఎల్ఓలకు ఘన సన్మానం



**ఆళ్లపల్లి, ఆగస్టు19(ప్రజాజ్యోతి)**ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఎస్ఐఆర్ (సమగ్ర ఓటర్ జాబితా) కార్యక్రమాన్ని మండలంలో విజయవంతంగా పూర్తి చేసిన జీపీఓలు, బీఎల్ఓలను డిప్యూటీ తహసీల్దార్ బద్రి నాయక్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రైతు వేదికలో ఘనంగా సన్మానించారు. మండలంలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం పూర్తి చేయడంలో బీఎల్ఓలు, జీపీఓలు చేసిన కృషి అభినందనీయమని బద్రి నాయక్ అన్నారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ జబ్బ ఎర్రయ్య సమక్షంలో బీఎల్ఓలు, జీపీఓలకు శాలువాలు కప్పి, మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో చిరంజీవి, వెంకటరమణ, రాధాకుమారి, కోటమ్మ, అన్నపూర్ణ, సరిత, విజయ, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వజ్జ రామకృష్ణ చేతుల మీదుగా వారధి వర్క్ బుక్ పంపిణీ

**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 19,(ప్రజాజ్యోతి)** ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఎ భద్రాచలం ప్రాజెక్టు అధికారి రాహుల్ ఆధ్వర్యంలో తయారైన వారధి కాంపిటేటివ్ కార్నర్ వర్క్ పుస్తకాన్ని బుధవారం పాల్వంచ మండలం కిన్నెరసాని గ్రామపంచాయతీ సర్పంచ్ వజ్జ రామకృష్ణ విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి మెరుగైన అభ్యాసన అభివృద్ధి కోసం , పోటీ పరీక్షలకు వారిదిగా ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.పోటీ పరీక్షల నైపుణ్యాలను పెంపొందించుకోవడం కోసం ఈ వారిది పుస్తకం ఉపయోగపడటమే కాకుండా క్రమశిక్షణతో గురువుల మాట విని ఉన్నత స్థానానికి చేరుకోవాలని సర్పంచ్ రామకృష్ణ అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం యన్.చందు, వార్డు మెంబర్ తాటి సురేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# తీజ్ పండగ నిర్వహించిన బాధ్యులను తొలగించాలంటూ గిరిజన సంఘాల ధర్నా

- ఏకలవ్య పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి
- తీజ్ పండగ నిర్వహించిన బాధ్యులను తొలగించాలి లేనియెడల నిరాహార దీక్ష చేస్తాం



**గుండాల ఆగస్టు 19 ప్రజాజ్యోతి** ఏకలవ్య పాఠశాల లో తీజ్ పండగ వ్యవహారంపై గిరిజన సంఘాలు ఆగ్రహిస్తూ ఆందోళన చేస్తున్నాయి. గుండాల మండలం ముత్తాపురం గ్రామంలో ఏకలవ్య పాఠశాలలో తీజ్ పండగ నిర్వహించిన బాధ్యులను తక్షణమే సస్పెండ్ చేస్తూ విచారణ అనంతరం విధుల నుండి తొలగించాలని మంగళవారం రాత్రి ధర్నా చేసిన గిరిజన సంఘాలు తిరిగి బుధవారం కూడా ధర్నా నిర్వహించాయి ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ లంబాడ వర్గానికి కొంతమంది సిబ్బంది కొమ్ముకాస్తూ, తీజ్ పండుగను నాలుగు రోజులుగా నిర్వహించడం సరైంది కాదని పేర్కొన్నారు. నాలుగు రోజులు పండగ నిర్వహించడం వలన తోటి విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. నిర్దిష్ట లంబాడ సామాజిక వర్గానికి సంబంధించిన కార్యక్రమం చేయడం నిబంధనలకు విరుద్ధమని, దీన్ని నిర్వహించిన ఔట్ సోర్సింగ్ ముగ్గురు ఉపాధ్యాయులతో పాటు గేట్ కీపర్ ను విచారణ పూర్తి చేసేంతవరకు సస్పెండ్ చేస్తూ విచారణ అనంతరం విధులనుండి తొలగించాలని కోరారు. మెనూ విషయంలో విద్యార్థుల ను ను వేరువేరుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు ఆదివాసి పండుగలను నిర్వహించకుండా తారతమ్యం చూపిస్తున్నారని పేర్కొన్నారు ఏకలవ్య పాఠశాలలో జరుగుతున్న అవకతవకలపై పూర్తి విచారణ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని లేనియెడల నిరాహార దీక్షకు పూనుకుంటామన్నారు.విషయం తెలుసుకున్న ఆర్ సి ఓ అరుణకుమారి కి సంఘ నేతలు విషయం చెప్పి సమస్య పరిష్కరించని యెడల గురువారం నుండి నిరాహార దీక్ష చేపడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసి 9 తెగల జేఏసీ చైర్మన్ చందా రామకృష్ణ, కొడెం వెంకటేశ్వర్లు, సర్పంచులు రాధా, రజిత, నాయకులు వీరస్వామి, నాగరాజు, రమణబాబు, మహేందర్లు పాల్గొన్నారు.

**ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తాం...ఆర్ సి ఓ అరుణకుమారి**

ఏకలవ్య పాఠశాలలో జరిగిన తీజ్ పండుగ వ్యవహారంలో ఆదివాసి సంఘాల ఆందోళన పై బుధవారం ఆర్ సి ఓ అరుణకుమారి పాఠశాలను సందర్శించారు. ధర్నా చేస్తున్న ఆదివాసి సంఘాల నాయకులతో మాట్లాడారు వారితో చర్చించి నా అనంతరం డిమాండ్లను అడిగి తెలుసుకున్నారు పాఠశాల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులతో చర్చించి విషయం తెలుసుకున్నారు విషయాన్ని క్షుణ్ణంగా విడివిడిగా విచారణ చేసిన అనంతరం రిపోర్టును ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి విచారణ చేపట్టి సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తానని తెలిపారు ఆర్ సి ఓ వెంట ప్రిన్సిపల్ హరికృష్ణ, సత్యనారాయణ, సీఐ తిరుపతి, ఎస్సై శ్రావణ్ కుమార్ ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు



**చర్ల, ఆగస్టు 19:(ప్రజా జ్యోతి ):** ఫోటోగ్రఫీ రంగంపై ఆధారపడి జీవిస్తున్న ఫోటోగ్రాఫర్లు, చిన్న, మధ్యతరహా ఫోటో స్టూడియోలను ప్రభుత్వం ప్రోత్సహించాలని చర్ల మండల ఫోటో అండ్ వీడియోగ్రఫీ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఆధునిక కెమెరాలు, ఇతర పరికరాల కొనుగోలుకు రాయితీలు కల్పించడంతో పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వ పథకాల్లో ఫోటోగ్రాఫర్లకు ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా చర్ల మండల ఫోటో అండ్ వీడియోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం చర్ల పోలీస్‌స్టేషన్ సమీపంలోని అమ్మ ఫోటో స్టూడియో వద్ద వేడుకలు నిర్వహించారు. అసోసియేషన్ కార్యదర్శి బొల్లె సందీప్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి చర్ల సీఐ రాజు వర్మ ముఖ్య అతిథిగా హాజరై ఫోటోగ్రఫీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం కెమెరాను ప్రపంచానికి పరిచయం చేసిన లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫోటోగ్రఫీ రంగానికి ఆయన అందించిన సేవలను స్మరించుకుని కేక్ కట్ చేసి ఫోటోగ్రాఫర్లు పరస్పరం శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు . ఫోటోగ్రఫీ రంగంలో విశేష సేవలందిస్తున్న పలువురు సీనియర్ ఫోటోగ్రాఫర్లను సత్కరించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు తాండవ రాయుడు మాట్లాడుతూ కాలానుగుణంగా ఫోటోగ్రఫీ రంగంలో అనేక సాంకేతిక మార్పులు వచ్చినప్పటికీ ప్రతి ముఖ్యమైన సంఘటనను భవిష్యత్ తరాలకు జ్ఞాపకంగా అందించడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు.సీనియర్ ఫోటోగ్రాఫర్ ఇర్ప తిరుపతిరావు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ కేవలం వృత్తి మాత్రమే కాదని చరిత్రను భద్రపరిచే కళ అని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఫోటోగ్రాఫర్లు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ, గ్రామపంచాయతీ ఈవో బానోతు రాంబాబు, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఇర్ప తిరుపతి రావు, కార్యదర్శి బొల్లె సందీప్, ట్రెజరర్ పోలూరి సతీష్‌తో పాటు వీరన్న, మచ్చ రాజా, ముక్కల శివ, సిరిపురపు మహేష్, యాలం రమేష్, హేలేష్, పవన్, ప్రవీణ్ సాంబ, రమేష్, తిలక్, ప్రదీప్, పాయల నాగరాజు, కోరం వేణు, శ్రావణ్‌కుమార్, ఋషికుమార్, బొబ్బిలిపాటి రవికిరణ్, ఇందుల శివకుమార్ తదితర ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## ఇన్‌పుట్ డీలర్లకు డిప్లొమా సర్టిఫికెట్ల పంపిణీ

- గోల్డ్ మెడల్ సాధించిన గూడపాటి విజయభాస్కర్






**చర్ల , ఆగస్టు 19:(ప్రజా జ్యోతి ):**దేశీ శిక్షణ పూర్తి చేసిన ఇన్‌పుట్ డీలర్లకు డిప్లొమా సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ అందజేశారు. బుధవారం ఉదయం 11 గంటలకు రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాకు చెందిన 38 మంది శిక్షణ పొందిన ఇన్‌పుట్ డీలర్లకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ మార్పులు, ఎల్‌నినో వంటి ప్రతికూల పరిస్థితుల వల్ల రైతులు నష్టపోకుండా ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా అపరాలు, కూరగాయల సాగు వైపు రైతులను మళ్లించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు, దేశీ శిక్షణ పొందిన ఇన్‌పుట్ డీలర్లు సమన్వయంతో పనిచేయాలని కోరారు. పంటల ఎంపిక, సాగు విధానాలు, ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించి చైతన్యపరచాలని సూచించారు.దేశీ శిక్షణలో ప్రతిభ కనబరిచిన ఇన్‌పుట్ డీలర్లను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. గోల్డ్ మెడల్ సాధించిన చర్లకు చెందిన గూడపాటి విజయభాస్కర్, సిల్వర్ మెడల్ సాధించిన చంద్రుగొండకు చెందిన ఆనంగి కళ్యాణ్, బ్రాంజ్ మెడల్ సాధించిన చర్లకు చెందిన ఆవుల శివప్రసాద్, గౌరిదేవిపేటకు చెందిన కంటే శివరామకృష్ణలను శాలువాలతో సత్కరించారు.జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబురావు మాట్లాడుతూ గ్రామాల్లో రైతులను ఆరుతడి పంటలు, అపరాలు, కూరగాయల సాగు వైపు ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు నిరంతరం అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు జి. డేవిడ్ జయపాల్ రావు (రిటైర్డ్ ఏడీఏ), దేశీ శిక్షణకు సంబంధించిన అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఎండీఓలు, ఎంఆర్ఓలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# దేశీ శిక్షణ పూర్తి చేసుకున్న 39 మంది ఇన్‌పుట్ డీలర్లకు సర్టిఫికెట్ల అందజేత

- ఇన్‌పుట్ డీలర్లు రైతులకు సాంకేతిక సహాయకులుగా పని చేయాలి
- ప్రత్యామ్నాయ పంటల సాగు, పంటల మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించాలి
- చుంచుపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన
- భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- జిల్లా కలెక్టర్ అంకిత్







**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 19,(ప్రజాజ్యోతి)** చుంచుపల్లి రైతు వేదికలో బుధవారం దేశీ శిక్షణ కోర్సును పూర్తి చేసుకున్న 39 మంది ఇన్‌పుట్ డీలర్లకు జిల్లా కలెక్టర్ అంకిత్ డిప్లొమా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇన్‌పుట్ డీలర్లు రైతులకు వ్యవసాయ సాంకేతిక సమాచారాన్ని అందించే పారా ఎక్స్‌టెన్షన్ ప్రొఫెషనల్స్‌గా కీలకపాత్ర పోషించాలని సూచించారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికత, శాస్త్రీయ సాగు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలను రైతులకు చేరవేస్తూ, వారి ఆదాయం పెంపొందించేందుకు కృషి చేయాలని అన్నారు.జిల్లాలో పంటల మార్పిడి, ఆయిల్ పామ్, కూరగాయలు, మిరప తదితర ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు . ఒకే రకమైన పంటలను వరుసగా సాగు చేయడం వల్ల భూసారంపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు, భూసార పరిరక్షణ, సేంద్రియ కర్బనాన్ని పెంపొందించే పద్ధతులపై అవగాహన కల్పించాలని సూచించారు. నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటలను ఎంపిక చేసుకునేలా తగిన సాంకేతిక సూచనలు అందించాలని తెలిపారు.ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో సుమారు 37 శాతం లోటు వర్షపాతం నమోదైన నేపథ్యంలో నీటి లభ్యతకు అనుగుణంగా రైతులు పంటలను ఎంపిక చేసుకునేలా సూచనలు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని సుమారు 2,300 చెరువుల్లో 35 శాతం కంటే తక్కువ నీటి నిల్వలు ఉన్నందున, మట్టి తేమ, భూసార పరీక్షలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి వినియోగం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.ప్రతి మండలంలో సంబంధిత అధికారులు అందుబాటులో ఉన్నందున వ్యవసాయ శాఖ, నీటిపారుదల, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు, ఇన్‌పుట్ డీలర్లు సమన్వయంతో పనిచేసి రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు . రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని, ఆయిల్‌పామ్, కూరగాయలు, మిరప తదితర ప్రత్యామ్నాయ పంటల సాగుతో పాటు నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపికపై సూచనలు ఇవ్వాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వినియోగాన్ని క్రమంగా తగ్గిస్తూ సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వైపు రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. యూరియా వినియోగాన్ని తగ్గించే దిశగా నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇన్‌పుట్ డీలర్లు తమ వ్యాపారంతో పాటు వ్యవసాయ రంగంలో వస్తున్న సాంకేతిక మార్పులను రైతులకు చేరవేసి అధిక దిగుబడులు సాధించేలా ప్రోత్సహించాలని తెలిపారు.దేశీ శిక్షణలో ప్రతిభ కనబరిచిన గుడిపాటి విజయభాస్కర్ గోల్డ్ మెడల్, అనగారి కళ్యాణ్ సిల్వర్ మెడల్ సాధించినందుకు జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు. అనంతరం ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న విత్తనాలను జిల్లా కలెక్టర్ అంకిత్ రైతులకు పంపిణీ చేశారు. సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకొని ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులు దృష్టి సారించాలని సూచించారు.అనంతరం చుంచుపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్ కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్, ప్రజలకు అందుతున్న రెవెన్యూ సేవలు, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా భూ భారతి, సాదా బైనామా కింద కార్యాలయానికి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు.భూ భారతి కింద కార్యాలయానికి వచ్చిన మొత్తం దరఖాస్తులు, స్వీకరించినవి, పరిశీలనలో ఉన్నవి, ధ్రువీకరించినవి, పరిష్కరించినవి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను రికార్డుల ఆధారంగా కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా సాదా బైనామా కింద వచ్చిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, పెండింగ్‌లో ఉన్నవి, ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయనే వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను దరఖాస్తుల వారీగా పరిశీలించిన కలెక్టర్, ప్రతి దరఖాస్తు ఎందుకు పెండింగ్‌లో ఉంది, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టారు, ఇంకా ఏ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందనే వివరాలను తహసీల్దార్ నాగరాజును అడిగి తెలుసుకున్నారు. అవసరమైన విచారణ, రికార్డుల పరిశీలన, క్షేత్రస్థాయి పరిశీలన, సంబంధిత నివేదికల ప్రక్రియలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.ఇప్పటికే పరిష్కరించిన భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను కూడా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా దరఖాస్తులను నిబంధనల ప్రకారం విచారణ నిర్వహించి పరిష్కరించారా, సంబంధిత రికార్డులు, ఆధారాలను పరిశీలించారా, అవసరమైన నివేదికలు తీసుకున్నారా అనే అంశాలను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోరాదని, ప్రతి దరఖాస్తును పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం మాత్రమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.సాదా బైనామా దరఖాస్తుల విషయంలో భూమికి సంబంధించిన రికార్డులు, హక్కులు, ఇతర సంబంధిత వివరాలను నిశితంగా పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన పత్రాలు లేదా సమాచారం లోపించిన సందర్భంలో దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేసి, తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తదితర ధ్రువీకరణ పత్రాల కోసం వస్తున్న దరఖాస్తుల సంఖ్య, పరిష్కారానికి పడుతున్న సమయం, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను కూడా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ భూములు, హక్కులు, ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయాలను ఆశ్రయిస్తారని, వారి దరఖాస్తులను నిబంధనల మేరకు పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించడం అధికారుల బాధ్యత అని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . ఏ దరఖాస్తును కూడా అనవసరంగా పెండింగ్‌లో ఉంచరాదని, ప్రతి దరఖాస్తును దరఖాస్తుల వారీగా పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, జాప్యానికి గల కారణాలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని తహసీల్దార్, సిబ్బందికి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో సుభాషిని, ఫెసిలిటేటర్ డేవిడ్ జైపాల్ రావు, వ్యవసాయ శాఖ ఏవోలు, వ్యవసాయ శాఖ అధికారులు, ఇన్‌పుట్ డీలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మావోయిస్టుల డంప్ స్వాధీనం

- పేలుడు పదార్థాలు, ఇతర సామగ్రి స్వాధీనం



**చర్ల, ఆగస్టు 19:(ప్రజా జ్యోతి):** ఛత్తీస్‌గఢ్‌లోని నక్సల్ ప్రభావిత సుక్మా జిల్లాలో భద్రతా దళాలు నక్సలైట్లకు చెందిన డంప్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సంయుక్తంగా నిర్వహించిన గాలింపు చర్యల్లో పేలుడు పదార్థాలు, నక్సల్ కార్యకలాపాలకు ఉపయోగించే పలు సామగ్రి లభ్యమయ్యాయి.పోలీసుల వివరాల ప్రకారం మంగళవారం చింతల్నార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇట్టలంక గ్రామ సమీప అటవీ ప్రాంతంలో నక్సలైట్లు భారీగా సామగ్రిని దాచిపెట్టినట్లు నిఘా సమాచారం అందింది. దీంతో పోలీస్ సూపరింటెండెంట్, 150వ బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ కమాండింగ్ ఆఫీసర్, నక్సల్ ఆపరేషన్ అదనపు ఎస్పీ సమన్వయంతో సంయుక్త గాలింపు చర్యలకు ప్రణాళిక రూపొందించారు.ఎఫ్/150 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్, క్యూఏటీ 150 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్, చింతల్నార్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కూడిన సంయుక్త బృందం ఇట్టలంక గ్రామానికి సుమారు 300 మీటర్ల దూరంలోని అటవీ ప్రాంతంలో గాలింపు చేపట్టింది. ఐఈడీ ముప్పు ఉన్న నేపథ్యంలో భద్రతా దళాలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని అనుమానాస్పద ప్రాంతాలను తనిఖీ చేశాయి.ఈ క్రమంలో గుడ్డలో చుట్టి ఉంచిన అనుమానాస్పద బ్యాగ్‌ను గుర్తించారు. బాంబు డిస్పోజల్ బృందం సహాయంతో భద్రతా చర్యలు చేపట్టి పరిశీలించగా అందులో నక్సలైట్లు దాచిపెట్టిన పేలుడు పదార్థాలు, ఇతర సామగ్రి ఉన్నట్లు గుర్తించారు.

**స్వాధీనం చేసుకున్న సామగ్రి:** జెలాటిన్ స్టిక్స్ (విష్ణు శక్తి) – 25, బీజీఎల్ హెడ్‌లు – 16, డిటోనేటర్ కేసులు – 25, కార్డెక్స్ వైర్ – 12 మీటర్లు, ఎలక్ట్రిక్ డిటోనేటర్లు – 2, బీజీఎల్ ప్లంగర్లు – 6, ఫ్లెక్సిబుల్ వైర్ – 5 మీటర్లు, ఛార్జింగ్ కేబుల్ – 1, బ్యాటరీ కనెక్టర్ – 1, బీజీఎల్ ముడి పదార్థం – 1, బెల్ట్ – 1, వెల్క్రో రోల్స్ – 3, ప్లాస్టిక్ డ్రమ్ – 1 ఉన్నాయి .స్వాధీనం చేసుకున్న సామగ్రిని పోలీసు లు సీజ్ చేసి తదుపరి చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. గాలింపు చర్యలు పూర్తయిన అనంతరం భద్రతా సిబ్బంది సురక్షితంగా తమ శిబిరాలకు చేరుకున్నారు. నక్సలైట్ కార్యకలాపాలపై నిఘా కొనసాగుతుందని పోలీసు అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న సామగ్రి ఆధారంగా ఈ డంప్‌ను ఏ నక్సలైట్ సంస్థ లేదా బృందం ఏర్పాటు చేసిందనే దర్యాప్తు చేస్తున్నారు అన్నారు.

## శ్రీ లలిత కామేశ్వరి స్వామి ఆలయంలో శివునికి శివయ్య వెండి నామాలను వితరణగా అందించిన అంగులూరి దంపతులు





**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 19,(ప్రజా జ్యోతి)** పాల్వంచ పట్టణం బొల్లోరిగూడెంలో కొలువుతీరిన శ్రీ లలిత కామేశ్వర స్వామి ( శివాలయం) ఆలయంలో పాల్వంచకు చెందిన ప్రముఖ వ్యాపారి,భక్త దంపతులు అంగులూరి ప్రసాద్, కల్పన దంపతుల చేతూల మీదుగా బుధవారం శివయ్య ( అయ్యవారి ) వెండి నామాలను (ముప్పై నాలుగు వేల రూపాయల విలువ గల, 104 గ్రాముల వెండి ) ఆలయ ధర్మకర్త శివలెంక అశ్విని కుమార్ అందజేశారు, అనంతరం శివయ్య నామాలను స్వామివారికి అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు,. అనంతరం అంగులూరి దంపతులకు ఆలయ అర్చకులు శేషవస్త్ర ప్రసాదాలను అందజేశారు, కాగా ఆలయంలో వెండి నామాలు బహుకరించే సమయంలో తెలంగాణా రాష్ట్ర పక్షి పాలపిట్ట దర్శనమివ్వడం శుభ సూచకముగా భావించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు శనగ రామచందర్ రావు, ప్రధాన అర్చకులు నరేందర్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతిపత్రం



**దమ్మపేట, ఆగస్టు 19(ప్రజాజ్యోతి):** ఎన్నికల హామీ మేరకు గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి, వారి సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో రవీందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. 'మల్టీపర్పస్' పేరుతో కార్మికులపై అదనపు పనిభారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలనెలా వేతనాలను నేరుగా కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని, రాజకీయ వేధింపులు నిలిపివేయాలని, జీవో నంబర్ 51ను సవరించాలని కోరారు. అర్హులైన కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, రెండో పీఆర్సీని వర్తింపజేయాలని, ఆదివారం, పండుగ రోజుల్లో సెలవులు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే రెండు జతల దుస్తులు, చెప్పులు, కొబ్బరి నూనె అందించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, విజయలక్ష్మి, భవాని, మల్లేశ్వరి, యశోద, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నామా నాగేశ్వరరావును కలిసిన తాటి వెంకటేశ్వర్లు

- అశ్వారావుపేట నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చ





**దమ్మపేట, ఆగస్టు 19(ప్రజాజ్యోతి ):** కొత్తగూడెం పర్యటనకు వచ్చిన ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నామా నాగేశ్వరరావును అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, కార్యకర్తల సమస్యలు, ప్రజా సమస్యలు తదితర అంశాలపై నామా నాగేశ్వరరావుతో తాటి వెంకటేశ్వర్లు చర్చించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో నామా నాగేశ్వరరావు ఆప్యాయంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాసాని చంద్రమోహన్, డాక్టర్ భూక్యా ప్రసాద్, జుజ్జురి శ్రీరామమూర్తి, సుర వెంకటేశ్వర్లు, కూరమ సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నం రామకృష్ణ, గుడవర్తి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ నరుకుల్ల సత్యనారాయణ, వేముల హరీష్, వంకాయలపాటి బాబురావు, హన్మంత్ రావు, గాదె లింగయ్య, సత్తి నాగేశ్వరరావు, పూనెం సమ్మయ్య, వాసు, రణ్యా నాయక్, మిట్ల నర్సింహారావు, సంకా కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూటీలో గంజాయి.. ఒడిశా వాసి అరెస్ట్

- రూ.4.76 లక్షల విలువైన 9.5 కిలోల గంజాయి స్వాధీనం
- టేకులపల్లిలో వాహన తనిఖీల్లో పట్టుబడిన నిందితుడు
- కొత్తగూడెం–ఇల్లెందు మీదుగా హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు వెల్లడి
- సమాచారం అందిస్తే పారితోషికం.. వివరాలు గోప్యంగా ఉంచుతాం: డీఎస్పీ

**ఇల్లందు, ఆగస్ట్ 19 (ప్రజా జ్యోతి)** స్కూటీపై గంజాయి తరలిస్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన వ్యక్తిని టేకులపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి సుమారు రూ.4.76 లక్షల విలువైన 9.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ యు వెంకన్నబాబు తెలిపారు. బుధవారం తెగులపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి వివరాలను వెల్లడించారు. టేకులపల్లి మండలంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న స్కూటీని తనిఖీ చేయగా అందులో గంజాయి గుర్తించడంతో ఒడిశా రాష్ట్రానికి చెందిన టపాస్ మండల్‌ను అదుపులోకి తీసుకుని విచారించినట్లు తెలిపారు. విచారణలో గంజాయిని కొత్తగూడెం, ఇల్లెందు మీదుగా సూర్యాపేట – హైదరాబాద్ మార్గంలో మరో వ్యక్తికి చేరవేయాల్సి ఉందని నిందితుడు వెల్లడించినట్లు పేర్కొన్నారు. అక్కడి నుంచి స్థానికంగా విక్రయించే అవకాశం ఉన్నట్లు విచారణలో తేలిందన్నారు.

**రవాణాపై నిఘా..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గంజాయి ఉత్పత్తి పెద్దగా లేకపోయినా ఇతర ప్రాంతాల నుంచి రవాణా జరుగుతున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు. గంజాయి రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గంజాయి రవాణాను అడ్డుకున్న పోలీసు సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. విధుల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు అందజేస్తామని తెలిపారు.

**సమాచారం ఇస్తే పారితోషికం..**

గంజాయికి అలవాటు పడిన బాధితుల వివరాలను కూడా పోలీసులకు తెలియజేయాలని డీఎస్పీ కోరారు. వారిని అవసరమైన సంరక్షణ కేంద్రాలకు తరలించి కౌన్సెలింగ్ అందించడం ద్వారా మాదకద్రవ్యాల నుంచి బయటపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు, అర్హత మేరకు పారితోషికం కూడా అందజేస్తామని డీఎస్పీ వెంకన్నబాబు వెల్లడించారు. ఈ సమావేశంలో టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

# రేగా కాంతారావుపై కేసు కొట్టివేత ... మెచ్చా హర్షం

- అన్యాయంపై అంతిమంగా న్యాయమే గెలిచింది: మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

**దమ్మపేట, ఆగస్టు 19(ప్రజాజ్యోతి):** రేగా కాంతారావుపై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేయడంపై అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు మెచ్చా నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఎలాంటి ప్రాథమిక ఆధారాలు లేని అవాస్తవ ఆరోపణలతో నమోదు చేసిన కేసును న్యాయస్థానం కొట్టివేయడం ద్వారా అన్యాయంపై అంతిమంగా న్యాయమే గెలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రేగా కాంతారావు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల్లో రేగా కాంతారావుకు పెరుగుతున్న ఆదరణను, ఆయన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేని రాజకీయ ప్రత్యర్థులు కుట్రపూరి



తంగా తప్పుడు ఫిర్యాదులు, ఆరోపణలతో ఆయన వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలని ప్రయత్నించారని విమర్శించారు. అయితే ఎలాంటి ప్రాథమిక ఆధారాలు లేని కేసును హైకోర్టు కొట్టివేయడం ద్వారా వాస్తవాలు స్పష్టమయ్యాయని అన్నారు. న్యాయవ్యవస్థపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, ఇప్పటికైనా ప్రత్యర్థులు దిగజారుడు రాజకీయాలను మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని మెచ్చా నాగేశ్వరరావు హితవు పలికారు.

**రేగా కాంతారావుకు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు: దొడ్డా రమేష్**





బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై పెట్టిన కేసులో సరైన ఆధారాలు లేవని హైకోర్టు కేసును కొట్టివేయడం హర్షణీయమని బీఆర్ఎస్ నాయకుడు దొడ్డా రమేష్ అన్నారు. చదువుకున్న వ్యక్తిగా, విద్యాబోధనలో అనుభవం కలిగిన నాయకుడిగా, ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తిగా, కార్యకర్తలను అక్కున చేర్చుకునే నాయకుడిగా రేగా కాంతారావు తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతూ ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యలపై తనదైన శైలిలో పోరాడుతున్నారని పేర్కొన్నారు. గతంలో ఆయనపై వచ్చిన పలు ఆరోపణలకు ప్రజల మధ్య తన పనితీరుతోనే సమాధానం చెప్పారని అన్నారు. ఇటీవల సోషల్ మీడియాలో రేగా కాంతారావుపై వచ్చిన కొన్ని వార్తలను ఆధారంగా చేసుకుని కొందరు ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని దొడ్డా రమేష్ అన్నారు. రాజకీయ విమర్శలు ప్రజాస్వామ్యంలో సహజమే అయినప్పటికీ, వ్యక్తిగత ఆరోపణలు చేసే ముందు వాస్తవాలను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.. విమర్శలు ఎన్ని వచ్చినా ప్రజా తీర్పే అంతిమమని, ప్రజాసేవే అసలైన సమాధానమని అన్నారు.

## కెమెరా కంటితో చరిత్రను భద్రపరుస్తున్న ఫోటోగ్రాఫర్లు

- అశ్వాపురంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహణ



**అశ్వాపురం, ఆగస్టు 19:ప్రజాజ్యోతి** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని అశ్వాపురం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు లూయిస్ ఫిలోమన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఫోటోగ్రఫీ రంగానికి విశేష సేవలందించిన లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫిలోమన్ మాట్లాడుతూ ఒక క్షణాన్ని కెమెరాలో బంధించడం ద్వారా ఆ జ్ఞాపకాన్ని ఎప్పటికీ నిలిచిపోయేలా చేయగల శక్తి ఫోటోగ్రఫీకి ఉందన్నారు. ఫోటోగ్రఫీ రంగం అభివృద్ధికి లూయిస్ డాగురే చేసిన కృషి ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నేడు లక్షలాది మంది ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు తమ వృత్తిని కొనసాగిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు నూతన కెమెరాలు, ఆధునిక పరికరాలు, డిజిటల్ టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సామాజిక కార్యక్రమాలు, శుభకార్యాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల పాత్ర కీలకమని అన్నారు. ఫోటోగ్రఫీ వృత్తిపై ఆధారపడిన వారికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు తగిన ప్రోత్సాహం అందించాలని యూనియన్ సభ్యులు కోరారు. ఫోటోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు తోట అశోక్ కుమార్, ట్రెజరర్ రమేష్‌తో పాటు పలువురు ఫోటో, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## రేగా కాంతారావుపై కేసు నిరాధారమని కోర్టు తీర్పు..

- సారపాక లో బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు
- సంబరాలలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి



**బూర్గంపహాడ్ ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):** పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు రేగా కాంతారావుపై నమోదైన లైంగిక వేధింపుల కేసులో కోర్టు తీర్పు తమకు సంతోషాన్ని కలిగించిందని పేర్కొంటూ బీఆర్ఎస్ శ్రేణులు సారపాకలో సంబరాలు నిర్వహించారు. కేసు నిరాధారమైనదిగా తేలిందంటూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.సారపాక ప్రధాన కూడలిలో మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత,బీఆర్ఎస్ సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున చేరి టపాసులు కాల్చి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం జై రేగా.. జై బీఆర్ఎస్..జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తూ సందడి చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ తమ నాయకుడు రేగా కాంతారావుపై ఎన్ని కుట్రలు, ఆరోపణలు చేసినా చివరకు సత్యమే గెలుస్తుందని అన్నారు. రాజకీయంగా తమ నాయకుడిని ఇబ్బందులకు గురిచేసేందుకు అక్రమ కేసులు పెట్టినా, నిజాయితీ ముందు అవన్నీ నిలబడలేవని పేర్కొన్నారు.కోర్టు తీర్పు రేగా కాంతారావు అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు.రేగా కాంతారావుకు న్యాయం జరిగిందనే భావనతోనే ఈ సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో టిఆర్ఎస్ ప్రభుత్వమే గెలుస్తుందని.... ప్రజా సమస్యలపై, ప్రజల పక్షాన తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రేగా కాంతారావు అభిమానులు పాల్గొన్నారు. సారపాక ప్రధాన కూడలిలో కొద్దిసేపు జై రేగా, జై బీఆర్ఎస్ నినాదాలతో సందడి నెలకొంది.

## ఫోటోగ్రఫీ కళను గౌరవిస్తూ ముందుకు సాగాలి



**దమ్మపేట, ఆగస్టు 19(ప్రజాజ్యోతి):** ఫోటోగ్రఫీ కళను ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ గౌరవిస్తూ, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా నూతన నైపుణ్యాలను అలవర్చుకోవాలని సీనియర్ ఫోటోగ్రాఫర్, ఛాయా ఫోటో స్టూడియో నిర్వాహకులు పసుపులేటి కృష్ణారావు అన్నారు. బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫోటోగ్రాఫర్ సభ్యులతో కలిసి తన స్టూడియోలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించుకుంటామని తెలిపారు. మన జీవితంలో చోటుచేసుకునే ముఖ్యమైన సంఘటనలు, మధుర జ్ఞాపకాలు, భావోద్వేగాలను ఛాయాచిత్రాల రూపంలో బంధించి భవిష్యత్ తరాలకు అందించడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. కాలం గడిచినా చెరిగిపోని జ్ఞాపకాలను కళ్లముందు నిలిపే శక్తి ఛాయాచిత్రాలకు ఉందని, చారిత్రక ఘట్టాలకు సాక్ష్యాలుగా నిలిచే ఫోటోలు సమాజానికి ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఫోటోగ్రఫీ రంగంలో రోజురోజుకూ సాంకేతిక మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ఆధునిక కెమెరాలు, డిజిటల్ టెక్నాలజీ, నూతన పద్ధతులపై అవగాహన పెంచుకుని వృత్తిలో నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఫోటోగ్రాఫర్ల సేవలను సమాజం గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్లు నల్లగట్ల సత్యంబాబు, ఎస్.కె. రహీం, కట్టం రామకృష్ణ, గట్ల శ్రీనివాసరావు, దాసరోజు రామారావు, దాసరోజు హరీష్, కీసర వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలిత కామేశ్వరి స్వామి ఆలయంలో శివునికి శివయ్య వెండి నామాలను వితరణగా అందించిన అంగులూరి దంపతులు





**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 19,(ప్రజా జ్యోతి)** పాల్వంచ పట్టణం బొల్లోరిగూడెంలో కొలువుతీరిన శ్రీ లలిత కామేశ్వర స్వామి ( శివాలయం) ఆలయంలో పాల్వంచకు చెందిన ప్రముఖ వ్యాపారి,భక్త దంపతులు అంగులూరి ప్రసాద్, కల్పన దంపతుల చేతూల మీదుగా బుధవారం శివయ్య ( అయ్యవారి) వెండి నామాలను (ముఫ్పై నాలుగు వేల రూపాయల విలువ గల, 104 గ్రాముల వెండి) ఆలయ ధర్మకర్త శివలెంక అశ్విని కుమార్ అందజేశారు, అనంతరం శివయ్య నామాలను స్వామివారికి అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు,. అనంతరం అంగులూరి దంపతులకు ఆలయ అర్చకులు శేష వస్త్ర ప్రసాదాలను అందజేశారు, కాగా ఆలయంలో వెండి నామాలు బహుకరించే సమయంలో తెలంగాణా రాష్ట్ర పక్ష్మిపాలపిట్ట దర్శనమివ్వడం శుభ సూచకముగా భావించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు శనగ రామ చందర్ రావు, ప్రధాన అర్చకులు నరేందర్ పాల్గొన్నారు

## కేజీబీవీలో డే వాచ్మెన్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం



- మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి ):** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన డే వాచ్మెన్ పోస్టు (మహిళ) భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే మహిళా అభ్యర్థులు 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగి, పదో తరగతి ఉత్తీర్ణులై ఉండటంతో పాటు అన్నపురెడ్డిపల్లి మండల స్థానికత కలిగి ఉండాలని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక సమగ్ర శిక్ష నిబంధనల మేరకు జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన మహిళా అభ్యర్థులు ఈ నెల 22వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు కేజీబీవీ అన్నపురెడ్డిపల్లి పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ శారదకు దరఖాస్తులు సమర్పించాలని ఎంఈఓ ఆనంద్ కుమార్ సూచించారు.

# పేదింటి ఆడబిడ్డలకు అండగా సంక్షేమ పథకాలు

- కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌ను కొనసాగించాలి.. పెండింగ్ చెక్కులను వెంటనే అందజేయాలని డిమాండ్



**అశ్వాపురం, అగస్ట్ 19,ప్రజాజ్యోతి**
అశ్వాపురం: పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా యథావిధిగా కొనసాగించాలని బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ పథకాల ద్వారా ఎంతోమంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు వివాహ సమయంలో ఆర్థిక సహాయం అందుతోందని, వాటిని నిలిపివేయడం లేదా ఆలస్యం చేయడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. బుధవారం అశ్వాపురం మండల తహసీల్దార్‌కు బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద మంజూరై పెండింగ్‌లో ఉన్న చెక్కులను గుర్తించి, అర్హులైన లబ్ధిదారులకు తక్షణమే అందజేయాలని వినతిపత్రంలో కోరారు. వివాహాలు పూర్తయిన తర్వాత కూడా ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలు ఉన్నాయని, అధికారుల స్థాయిలో అవసరమైన ప్రక్రియను వేగవంతం చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా గద్దల రామకృష్ణ మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల వివాహం తల్లిదండ్రులకు ఆర్థికంగా భారంగా మారకుండా ఉండేందుకు గత ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా నిలిచాయని తెలిపారు. వివాహ సమయానికి ప్రభుత్వం నుంచి అందే ఆర్థిక సహాయం కుటుంబాలకు కొంతమేర ఊరట కలిగిస్తోందన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, మంజూరైన చెక్కుల విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. అర్హత ఉన్న లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా ప్రక్రియను సులభతరం చేయాలని సూచించారు. పెండింగ్ చెక్కుల వివరాలను పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించడంపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని గద్దల రామకృష్ణ కోరారు. పేద ప్రజల సంక్షేమానికి సంబంధించిన పథకాలను రాజకీయాలకు అతీతంగా కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న కుటుంబాల పరిస్థితిని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని, ఎలాంటి జాప్యం లేకుండా నిధులు విడుదల చేయాలని కోరారు. అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన సహాయం అందకపోతే వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. వివాహ కార్యక్రమాల కోసం అప్పులు చేసి ఖర్చులు భరించిన కుటుంబాలకు ప్రభుత్వ ఆర్థిక సహాయం ఎంతో అవసరమని అన్నారు. అందువల్ల పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించడంతో పాటు, ఇప్పటికే మంజూరైన చెక్కులను వెంటనే అందజేయాలని కోరారు. పేద ప్రజలకు సంబంధించిన సంక్షేమ పథకాలను నిలిపివేసినా, కోత విధించినా బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని గద్దల రామకృష్ణ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం యూత్ ప్రెసిడెంట్ రంజిత్‌కుమార్, అశ్వాపురం ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చల్లా రాజేష్, అశ్వాపురం యూత్ వైస్ ప్రెసిడెంట్ రాసాల రమేష్, గొల్లగూడెం సర్పంచ్ కొండ్రు సమ్మయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు అరసవెల్లి పవన్, యువజన నాయకులు మంగళగిరి రామకృష్ణ, జావిద్ తదితరులు పాల్గొన్నారు.